# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు


ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 24 పేజీలు - 6 బుధవారం 18 డిసెంబర్ 2024


## ఉమ్మడి ప్రవేశ పరీక్షలకు కన్వీనర్లు నియమించిన ఉన్నత విద్యామండలి

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 17:** తెలంగాణలోని ఉమ్మడి ప్రవేశ పరీక్షలకు కన్వీనర్లు నియామకమయ్యారు. ఈ మేరకు ఉన్నత విద్యా మండలి కన్వీనర్‌లను నియమిస్తూ ఉత్త ర్వులు జారీ చేసింది. ఏడు సెట్‌లకు కన్వీనర్‌లను నియ మించింది. యూనివర్సిటీ ఏ పరీక్ష నిర్వహించనున్నదో తెలివి ంది. ఉమ్మడి ప్రవేశ పరీక్షల నిర్వహణకు సంబంధించిన తేదీల ను త్వరలో విడుదల చేయనున్నట్లు పేర్కొంది. జేఎన్ టీయూహెచ్ ఆధ్వర్యంలో ఈఏపీసెట్ జరుగనుండగా.. కన్వీ నర్‌గా ప్రొఫెసర్ డీన్ కుమార్‌ను నియమించింది. జేఎన్ టీయూహెచ్ ఆధ్వర్యంలో ఈసెట్ నిర్వహించనున్నారు. పీజీ ఈసెట్ కన్వీ నర్‌గా ప్రొఫెసర్ అరుణకుమారికి బాధ్యతలు అప్పగించింది.

### ఒకే దేశం.. ఒకే ఎన్నికల బిల్లుకు

## లోక్‌సభ అనుమతి



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్ 17:** 'ఒకే దేశం, ఒకే ఎన్నిక' బిల్లును జాయింట్ పార్ల మెంట్ కమిటీకి పంపడానికి లోక్‌సభ అను మతించింది. బిల్లును జేపీసీకి పంపడంపై లోక్‌స భలో ఓటింగ్ నిర్వహించగా అనుకూ లంగా 220 ఓట్లు, వ్యతిరేకంగా 149 ఓట్లు వచ్చాయి. దాంతో బిల్లును జేపీసీకి పంపేందుకు లోక్‌సభ ఆమో దం లభించినట్లైంది. పార్లమెంట్ నూతన భవనంలో తొలిసారి ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం ద్వారా ఓటింగ్ నిర్వహించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్‌పై అనుమానం ఉన్న వాళ్లు ఓటింగ్ స్లిప్‌లతో క్రాస్ చెక్ చేసుకునేందుకు స్పీకర్ అనుమతించారు. దేశంలో లోక్‌సభతో పాటే వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఒకేసారి ఎన్నికల నిర్వహించడం కోసం వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లును తీసుకొచ్చారు. ఇది 129వ రాజ్యాంగ సవరణ బిల్లు. కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జు న్‌రామ్ మేఘ్వాల్ ఇవాళ ఉదయం వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం బిల్లుపై సంపూర్ణ అధ్యయనం కోసం జేపీసీ పంపాలని భావిస్తున్నట్లు ప్రతిపాదించారు. ఆ ప్రతిపాదనపై ఓటింగ్ నిర్వహించగా మెజారిటీ సభ్యులు అనుకూలంగా ఓటు వేశారు. దాంతో బిల్లును జేపీసీకి పంపేందుకు లోక్‌సభ అనుమతి లభించినట్లయ్యింది.



## రూ.లక్ష కోట్లు అప్పు మేము చేయలేదు

- రూ.52 వేల కోట్లు మాత్రమే అప్పు తీసుకున్నాము
- గతం ప్రభుత్వం అప్పులకు వడ్డీలు కడుతున్నాం
- సివిల్ సప్లై బిల్లులు కూడా రూ.62 వేల కోట్లు అప్పు చేసిపెట్టారు
- ప్రస్తుతం రైతులు పండించిన ప్రతి పంటను కొంటున్నాం
- సకాలంలో రైతులకు బిల్లులు చెల్లిస్తున్నాం
- ఉచిత కరెంటు ఇస్తున్నామని డిస్కంలకు కూడా డబ్బులు చెల్లించలేదు
- గతంలోని డిస్కం బిల్లులు కూడా మేమే చెల్లిస్తున్నాం
- ప్రతి శాఖలోనూ బకాయిలు ఉంచారు
- శాసనసభలో డిప్యుటీసీఎం భట్టి విక్రమార్క వెల్లడి

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 17:** తెలంగాణ అసెంబ్లీ మంగళవారం వాడివేడిగా సాగింది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీ భగ్గుమనడంతో, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆందోళనలకు దిగారు. ఈసారి భట్టి విక్రమార్క తనదైన శైలిలో విరుచుకు పడడంతో చర్చ లో దుమారం లేచింది. రైతు కూలీల కోసం భూమి లేని వారికి ఏడాదికి రూ. 12 వేలు పథకంను ప్రభుత్వం ప్రవేశపెడుతున్న విషయం తెలిసిందే. ఈ పథకం అమల్లోకి తెచ్చేందుకు సీఎం రేవంత్ సర్కార్ అంతా సిద్ధం చేస్తోంది. ఈ విషయాన్ని ఖమ్మం పర్యటనలో ఉన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. మీరు రైతులకే పథకాలు వర్తింప జేస్తున్నారు, రైతు కూలీలకు ఏమి లేవా అనడంతో భట్టి ఖమ్మంలో ఏ మాట చెప్పాల్సి వచ్చింది. అయితే ఇదే విషయంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రివిలేజ్ మోషన్ చేయాలంటూ గగ్గోలు పెట్టారు. ఈ విషయంపై స్పందించిన భట్టి విక్రమార్క మైక్ అందుకొని మాటలకు పదును పెట్టారు. ఏమి మీ భూస్వామ్య రాజ్యం,

వివరాలు 2లో

## ఐదో ఆర్థికశక్తిగా ఎదిగిన భారత్

- 55 ఏళ్ల కాంగ్రెస్ ఏలుబడిలో 77సార్లు సవరణలు
- కాంగ్రెస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పారు
- సర్దార్ వల్లనే దేశం ఐక్యంగా ఉంది
- రాజ్యసభలో చర్చలో హోంమంత్రి అమిత్ షా



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్ 17:** మనల్ని పాలించిన బ్రిటన్‌ను అధిగమించి భారత్ ప్రస్తుతం ఐదో ఆర్థికశక్తిగా అవతరించిందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా గుర్తు చేశారు. కాంగ్రెస్ 55 ఏళ్ల పాలనలో 77 సార్లు రాజ్యాంగ సవరణ జరిగిందన్నారు. ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా నియోజకవర్గాల సంఖ్యను పెంచేశారని ఆరోపించారు. రాజ్యసభలో రాజ్యాంగంపై జరిగిన చర్చ సందర్భంగా అమిత్ షా మాట్లాడారు. ప్రజాస్వామ్యానికి రాజ్యాంగం మరింత బలం చేకూర్చిందని అన్నారు. నియ ంతృత్వ అహంకారంతో విర్రవీగిన కాంగ్రెస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. కళ్లద్దాలు పరాయి దేశానివైతే.. భారతీయత ఎప్పటికీ కనిపించదంటూ రాహుల్ గాంధీకి చురకలు అంటించారు. రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్ర్యపు హక్కును కాలరాసేందుకు అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ హయాంలో రాజ్యా ంగ సవరణ చేశారని మండిపడ్డారు. భారత్ ఎప్పటికీ స్వతంత్ర ఆర్థిక శక్తిగా ఎదగలేదంటూ చెప్పిన హస్తం పార్టీకి దేశ ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అమిత్‌షా అన్నారు.దేశాన్ని ఏకం చేసేందుకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషిని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రశంసించారు. ఆయన వల్లే దేశం ఇవాళ ఐక్యంగా ఉందన్నారు. అప్పట్లో

వివరాలు 2లో

## అవినీతి ఆరోపణలపై కూడా చర్చకు రెడీ

- ఈ-కార్ రేస్ అంశంపై కూడా చర్చకు సిద్ధమే
- దమ్ముంటే ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చ పెట్టాలి
- అసెంబ్లీ సమావేశాలు 15 రోజులు నిర్వహించాలి
- 100 శాతం రుణమాఫీ నిజమైతే రాజకీయ సన్యాసం చేస్తా
- రేవంత్ కు ఓటేసినందుకు కొడంగల్ ప్రజలు బాధపడుతున్నారు
- రేవంత్ రెడ్డి దొంగ హామీలు ఇచ్చారు
- రాహుల్ గాంధీ నుంచి కాంగ్రెస్ నేతలు చెప్పినవన్నీ అబద్ధాలే
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 17:** అసెంబ్లీ సమావేశాలను 15 రోజులు నిర్వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని సమస్యలపై చర్చించేందుకు సిద్ధమని తెలిపారు. అవినీతి ఆరోపణలపై కూడా చర్చకు రెడీ అని పేర్కొన్నారు. ఈ - కార్ రేస్ అంశంపై కూడా చర్చకు సిద్ధమేనని స్పష్టం చేశారు. దమ్ముంటే ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. లగచర్ల రైతులనే కాదు.. సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టిన వారిని కూడా అరెస్టు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. సోషల్

వివరాలు 2లో




## నల్లరంగు దుస్తులు ధరించి బీఆర్ఎస్ ఎమ్మెల్యే వినూత్న నిరసన

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 17:** లగచర్ల రైతులకు సంఘీభావంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే వినూత్న పద్ధతిలో నిరసన తెలిపారు. నల్ల రంగు అంగీలు, చేతులకు బేడీలు వేసుకుని ఎమ్మెల్యేలు అసెంబ్లీకి హాజరయ్యారు. ఇదేమి రాజ్యం.. ఖాకీ రాజ్యం.. దోపిడి రాజ్యం, లాఠీ రాజ్యం.. లూఠీ రాజ్యం, రైతులకు సంకెళ్లా సిగ్గు సిగ్గు అంటూ అసెంబ్లీ లాబీల్లో నినాదాలు చేశారు. లగచర్ల రైతులకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా శాసనమండలి సభ్యులు కూడా మండలిలో నల్లరంగు దుస్తులు ధరించి నిరసన తెలిపారు. అంతకుముందు పరిశ్రమల పేరుతో బలవంతపు భూసేకరణ, రైతుల అరెస్టుపై బీఆర్ఎస్ వాయిదా తీర్మానం ఇచ్చింది. ఈ అంశాలపై సభలో చర్చించడానికి అనుమతించాలంటూ స్పీకర్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ వాయిదా తీర్మానం అందజేశారు.

## హైడ్రా ఏర్పాటుకు ముందు అనుమతులుంటే సరే

- వాటి జోలికి వెళ్లబోమన్న కమిషనర్ రంగనాథ్
- చెరువుల పరిసరాల్లో వ్యర్థాలు నింపితే చర్యలు




## వినూత్న రీతిలో ప్రియాంక గాంధీ నిరసన



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్ 17:** పార్లమెంట్‌కు కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా పలు అంశాలపై వినూత్న రీతిలో నిరసన తెలుపుతున్నారు. నిన్న 'పాలస్తీనా' బ్యాగ్‌తో పార్లమెంట్‌కు హాజరైన ప్రియాంక.. మంగళవారం 'బంగ్లాదేశ్' బ్యాగ్‌తో దర్శనమిచ్చారు. బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు 'బంగ్లాదేశ్ మైనారిటీల పక్షాన నిలవండి' అంటూ రాసి ఉన్న బ్యాగ్‌తో పార్లమెంట్‌కు వచ్చారు. విపక్ష పార్టీలకు చెందిన ఎంపీలు సైతం ఇదే బ్యాగ్‌తో పార్లమెంట్‌కు వచ్చారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఆవరణలో నిరసన తెలిపారు.

## విద్యార్థులను స్థానికులుగా పరిగణించాలి

- జీవో 140ని సవరించాలి
- ఎంబీబీఎస్?, బీడీఎస్? విద్యార్థులకు హైకోర్టులో ఊరట
- రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ



# రూ.లక్ష కోట్లు అప్పు మేము చేయలేదు

(మొదటి పేజీ తరువాయి)

తట్టుకోలేక పోతున్నారా, రైతులతో పాటు కూలీలకు తాము పథకాలు ప్రవేశ పెడుతున్నామన్నారు. అది కూడా ఓర్వలేక బీఆర్ఎస్ పథకం అమలుకు అడ్డు తగిలేందుకు విశ్వ ప్రయత్నం చేస్తుందన్నారు. అలాగే పదేళ్లు అప్పులు మిగిల్చి, ఇప్పుడు కాంగ్రెస్ సుపరిపాలన అందించడం ఏమాత్రం బీఆర్ఎస్ కు రుచించడం లేదని భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ రూల్స్ బుక్ పై భట్టి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీ రూల్స్ బుక్ ను ఇష్టారీతిన మార్చిందని, ఆ రూల్స్ ఇప్పటికీ అమలవుతున్నాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అసెంబ్లీలో ప్లకార్డులు ప్రదర్శించరాదని రూల్స్ మార్చారని, కానీ ఇప్పుడు మాత్రం బీఆర్ఎస్ రూల్స్ పాటించడం లేదన్నారు. నాడు మీ స్వార్థం కోసం ఎన్ని మార్పులైనా చేస్తారు, నేడు ప్రభుత్వం మారితే అవి పాటించరా అంటూ భట్టి ప్రశ్నించారు.

# ఐదో ఆర్థికశక్తిగా ఎదిగిన భారత్

(మొదటి పేజీ తరువాయి)

ఆయన చేసిన కృషి వల్లే భారత్ మహోన్నత దేశంగా ఆవిర్భవించిందన్నారు. ఒక్క రక్తపు బొట్టు కూడా చిందించకుండా బ్రిటిష్ వారి నుంచి అధికార మార్పిడి జరిగిందన్నారు. ప్రతిపక్ష కాంగ్రెస్‌పై అమిత్ షా విమర్శలతో విరుచుకుపడ్డారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ కృషి చేయలేదని, మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాతే వారికి అపన్నహస్తం అందించారని అమిత్ షా పేర్కొన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే ముస్లిం మహిళల హక్కులను ఏళ్ల తరబడి కాలరాశారని విమర్శించారు. ప్రజల అభిమానాన్ని పొందలేక..ఎన్నికల్లో ఓడిపోయి.. ఈవీఎంలను తప్పుబట్టడం సిగ్గుచేటన్నారు. హరియాణా, మహారాష్ట్ర ఎన్నికల్లో ఓటమికి కారణం ఈవీఎంలే అని చెప్పిన కాంగ్రెస్.. ఝార్ఖండ్ గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు.

# గుజరాత్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

## - ట్రక్కును ఢీకొన్న ప్రైవేట్ బస్సు


## - ఆరుగురు మృత్యువాత

**తొలి అక్షరం/గాంధీనగర్,డిసెంబర్17:** గుజరాత్ రాష్ట్రంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. భావ్‌నగర్ జిల్లాలోని జాతీయ రహదారిపై డంపర్ ట్రక్కును ఓ ప్రైవేట్ బస్సు బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోయారు. మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో ట్రాపాజ్ గ్రామ సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. భావ్‌నగర్ నుంచి మహువ వైపు వెళ్తున్న బస్సు.. డంపర్ ట్రక్కును వెనుకనుంచి బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు ప్రాణాలు కోల్పోగా.. సుమారు 10 మంది గాయపడినట్లు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ హర్షద్ పటేల్ తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

# బడిలో ఉండాల్సిన ఆస్పత్రి పిల్లలు పడకలపై ఉన్నారు..?

- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ హరీశ్‌రావు

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 17:** కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ పాఠశాలలన్నీ అధ్వాన్నంగా మారాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. బడిలో ఉండాల్సిన పిల్లలు.. అనారోగ్యంతో ఆస్పత్రి పడకలపై ఉంటున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. ఖమ్మం జిల్లా దానవాయిగూడెం బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో చోటు చేసుకున్న ఘటనపై హరీశ్‌రావు స్పందించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం ఖమ్మం జిల్లా దానవాయిగూడెం బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థిని ప్రాణాల మీదికి తెచ్చింది. మార్చి నుంచి నవంబర్ వరకు లక్ష్మీ భవానీ కీర్తి అనే విద్యార్థిని 15 సార్లు ఎలుకలు కొరికితే అధికారులు ఏం చేసున్నట్లు? అనేక సార్లు ఆస్పత్రికి వచ్చినా ఎందుకు సరైన వైద్యం అందించలేదు. తీవ్ర అనారోగ్యం పాలై మంచం పడితే అధికారులు ఏం చేస్తున్నట్లు? ఇది అత్యంత అమానవీయ ఘటన అని హరీశ్‌రావు పేర్కొన్నారు. అనేకసార్లు రేబిస్ వ్యాక్సిన్ ఇవ్వడం వల్ల కాళ్లు చచ్చు పడిపోయిన దారుణమైన పరిస్థితి. గురుకులాల్లో ఇంత దారుణమైన పరిస్థితులు ఉంటే, గురుకుల బాటతో పేరుతో ఒక్కరోజు ప్రచారం చేసి చేతులు దులుపుకున్నారు. కాంగ్రెస్ పాలనలో బడిలో పాఠాలు వినాల్సిన పిల్లలు, అనారోగ్యంతో ఆసుపత్రి పడకలపైకి చేరుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, తీవ్రంగా అనారోగ్యం పాలైన లక్ష్మీ భవానీ కీర్తిని నిమ్స్ ఆసుపత్రికి తరలించి అత్యుత్తమ వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఎలుకలు కొరికిన ఇతర విద్యార్థుల ఆరోగ్యాలు సంరక్షించాలని, మంచి వైద్యం అందించాలని కోరుతున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.



# అవినీతి ఆరోపణలపై కూడా చర్చకు రెడీ

(మొదటి పేజీ తరువాయి)

మీడియాలో పోస్టులు పెడితే పీడీ యాక్ట్ పెడతామని బెదిరిస్తున్నారని అన్నారు. కొడంగల్ రైతులు కూడా రేవంత్ రెడ్డికి ఓటేశామని బాధపడుతున్నారని కేటీఆర్ అన్నారు. పట్నం నరేందర్ రెడ్డి, లగచర్ల రైతులను అరెస్టు చేసి 35 రోజులైందని తెలిపారు. నాంపల్లి కోర్టులో లగచర్ల రైతులు, పట్నం నరేందర్ రెడ్డి కేసులపై వాదనలు ముగిశాయని చెప్పారు. మనకు అనుకూలంగా తీర్పు రాకుంటే హైకోర్టు, సుప్రీంకోర్టుకు కూడా వెళదామని స్పష్టం చేశారు. లగచర్ల రైతులకు న్యాయం జరిగేవరకు సర్కార్‌ను వదిలిపెట్టమని హెచ్చరించారు. కొడంగల్‌లో రేవంత్ రెడ్డిని తుక్కుతుక్కుగా ఓడించే సత్తా పట్నం నరేందర్ రెడ్డికి ఉందని కేటీఆర్ తెలిపారు. నరేందర్ రెడ్డి గుండె ధైర్యానికి సెల్యూట్ చేయాలని అన్నారు. రేవంత్ రెడ్డి ఏడాది కింద రాష్ట్రమంతటా తిరిగి దొంగ హామీలు ఇచ్చారని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలపై చర్చకు ఎక్కడికైనా సిద్ధమని స్పష్టం చేశారు. రూ.2లక్షల రైతు రుణమాఫీ ఎక్కడైనా పూర్తయ్యిందా అని ప్రశ్నించారు. దీనిపై చర్చకు వస్తారా అని సవాలు విసిరారు. ఒక్క ఊళ్లో అయినా వంద శాతం రైతు రుణమాఫీ చేసినట్లు చూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని తెలిపారు. ఏడాది కడుపు కట్టుకుంటే 49 కోట్లు మాఫీ చేస్తామని రేవంత్ బీరాలు పలికారని అన్నారు. కానీ ఇప్పటివరకు రైతుల ఖాతాలో 13 కోట్లకు మించి పడలేదని చెప్పారు. వానాకాలంలో రైతుభరోసాను ఎగ్గొట్టిండని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఇచ్చిన రూ.10వేల రైతుబంధు కూడా ఇవ్వడం లేదని అన్నారు. రాహుల్ గాంధీ నుంచి మొదలుపెడితే కాంగ్రెస్ నేతలు చెప్పినవన్నీ అబద్ధాలే అని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్‌కు ఓటేసినందుకు ప్రజలు ఇప్పుడు బాధపడుతున్నారని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దించేందుకు ఏదైనా ఉపాయం ఉందా అని ప్రజలంతా అడుగుతున్నారని తెలిపారు. నీలి రంగు నక్కను ఎప్పుడు వదిలించుకుందామా అని తెలంగాణ సమాజం ఎదురుచూస్తోందని తెలిపారు. రోషం ఉన్నవాడైతే ప్రజల తిట్లకు రేవంత్ రెడ్డి ఎప్పుడో చచ్చిపోతుండే అని ఎద్దేవా చేశారు.

# హైడ్రా ఏర్పాటుకు ముందు అనుమతులుంటే సరే

- వాటి జోలికి వెళ్లబోమన్న కమిషనర్ రంగనాథ్
- చెరువుల పరిసరాల్లో వ్యర్థాలు నింపితే చర్యలు

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 17:** చెరువులను చెర పట్టి, ప్రభుత్వ భూములను కొల్లగొట్టి అక్రమ కట్టడాలను నిర్మించిన అక్రమార్కులకు హడలెత్తిస్తోన్న హైడ్రా సంచలన నిర్ణయం తీసుకుంది.. హైడ్రా ఏర్పాటుకు ముందు అనుమతులు తీసుకుని కట్టుకున్న నిర్మాణాల జోలికి వెళ్లబోమని హైడ్రా కమిషర్ రంగనాథ్ కీలక ప్రకటన చేశారు.. హైడ్రా ఏర్పాటుకు ముందు అనుమతి తీసుకున్న, నిర్మించుకున్న ఇళ్లను కూల్చబోము అంటూ మరోసారి స్పష్టత ఇచ్చారు. జూలై తర్వాత నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఇళ్లపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. చెరువు చుట్టు పక్క ప్రక్కల ప్రాంతాల్లో నిర్మాణ వ్యర్థాలు డంప్ చేయకూడదని అంటూ హెచ్చరించారు. మంగళవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ హైదరాబాద్ కూకట్‌పల్లిలో కాముని చెరువు, మైసమ్మ చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా కాముని చెరువులో అక్రమ నిర్మాణాలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా ఏర్పడిన తర్వాత జరిగిన ఆక్రమ నిర్మాణాలను మాత్రమే తొలగిస్తామన్నారు. 2024 జూలై నాటికే అక్కడ నివాసాలు వుంటే వాటి జోలికి హైడ్రా వెళ్లదని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ నిబంధన వాణిజ్య సముదాయాలకు వర్తించదన్నారు. ప్రభుత్వ విభాగాల అనుమతులున్న నిర్మాణాల జోలికి కూడా హైడ్రా వెళ్లదంటూ క్లారిటీ ఇచ్చారు. కాముని చెరువు, మైసమ్మ చెరువు పరిసరాల్లో నివాసితులు చెరువులు కబ్జా కాకుండా చూడాలని స్థానికులకు విజ్ఞప్తి చేసారు. కాగా.. మూసాపేట, ఖైతలాపూర్ పరిధిలోని కాముని చెరువులో నిర్మాణ వ్యర్థాలతోపాటు మట్టిని నింపి కొంతమంది ఆక్రమిస్తున్నారని, చెరువులకు అనుసంధానంగా ఉండే కాలువలు కబ్జాకు గురైనట్లు ఫిర్యాదులు రావడంతో హైడ్రా కమిషనర్ క్షేత్ర స్థాయిలో పర్యటించి.. అక్కడి పరిస్థితులను పరిశీలించారు. కాముని చెరువులో మట్టిపోసినవారిని వదిలిపెట్టమని హెచ్చరించారు. సర్కారు విధానాలకు అనుగుణంగా చెరువుల పరిరక్షణ కోసం పనిచేస్తున్నాం. పేదల జోలికి హైడ్రా మాత్రం రాదు. వాళ్ల ఇళ్లను కూల్చేస్తామనే ప్రచారాలను అస్సలు నమ్మొద్దని రంగనాథ్ విజ్ఞప్తి చేశారు.



# విద్యార్థులను స్థానికులుగా పరిగణించాలి

- జీవో 140ని సవరించాలి
- ఎంబీబీఎస్?, బీడీఎస్? విద్యార్థులకు హైకోర్టులో ఊరట
- రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 17:** తెలంగాణ రాష్ట్ర ఎంబీబీఎస్?, బీడీఎస్? విద్యార్థులకు హైకోర్టు బిగ్? రిలీఫ్?ను కల్పించింది. ఇతర రాష్ట్రాల్లో ఉన్నతమైన వైద్యవిద్య కోసం వెళ్లి చదువునభ్యసించిన తెలంగాణ విద్యార్థులను స్థానికులుగా పరిగణించాలని ధర్మాసనం పేర్కొంది. ఈ నేపథ్యంలో జీవో 140ని సవరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఏడాది ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్ల కోసం అప్లై చేసుకునే విద్యార్థులలో ఇంటర్ చదువుకు ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణ రాష్ట్రంలో చదివిన వారినే స్థానికులుగా పరిగణించేలా ప్రభుత్వం జీవో నెంబర్? 33ను జారీ చేసింది. దీనిపై కొందరు బాధితులు అప్పుడే హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన ధర్మాసనం స్థానికతకు సంబంధించిన రూల్స్? అండ్? రెగ్యులేషన్స్?ను కొత్తగా రూపొందించాలని న్యాయస్థానం ప్రభుత్వాన్ని ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో అత్యున్నత ధర్మాసనమైన సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో విచారణ జరిపిన సుప్రీంకోర్టు గతంలో జరిగిన కౌన్సెలింగ్ ప్రక్రియకు అనుమతించింది. కోర్టులో పిటిషన్? వేసిన 135 మంది వైద్య విద్యార్థులకు కౌన్సెలింగ్‌లో పాల్గొనేందుకు అవకాశం కల్పించాలని ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఉత్తర్వులను కూడా పరిగణనలోకి తీసుకోవాలంది. సుప్రీంకోర్టు తీర్పుపై ప్రభుత్వం న్యాయశాఖ సమీక్ష చేసింది. న్యాయస్థానం సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆ విద్యార్థులను కౌన్సెలింగ్‌కు అనుమతించింది. కోర్టును ఆశ్రయించిన 135 మంది విద్యార్థుల మెరిట్ జాబితాను ప్రత్యేకంగా మరోసారి విడుదల చేసింది.తెలంగాణలో ప్రస్తుతం 34 ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో 4,090 ఎంబీబీఎస్ సీట్లు ఉన్నాయి. వాటిలో 15 శాతం సీట్లు ఆలిండియా కోటా కింద భర్తీ అవుతున్నాయి. మిగిలిన సీట్లు తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకే కౌన్సెలింగ్‌లో అందుబాటులో ఉంటాయి. వీటికి అదనంగా ప్రైవేటు కళాశాలల్లో మరో 4,810 సీట్లు ఉన్నాయి. వీటిలో సగం కన్వీనర్ కోటా కింద భర్తీ అవుతాయి. మిగిలినవి బీ, సీ కేటగిరీ సీట్లుగా అందుబాటులో ఉన్నాయి.



# మూడు రోజుల్లో.. మూడు బిల్లులు

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 17:** అసెంబ్లీ శీతాకాల సమావేశాలు మూడో రోజుకు చేరాయి. మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్నాయి. ముందుగా ప్రశ్నోత్తరాలు కొనసాగనుంది. ఆ తర్వాత మూడు కీలక బిల్లులు ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టనుంది. వాటిలో యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, తెలంగాణ యూనివర్సిటీల చట్ట సవరణ, జీఎస్టీ చట్ట సవరణ బిల్లులు ఉన్నాయి. బిల్లుల ఆమోదం కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టనున్నారు. అదేవిధంగా టూరిజం పాలసీపై లఘు చర్చ జరగనుంది. కాగా, అసెంబ్లీ సమావేశాలు వాడీవేడిగా జరుగుతున్నాయి. లగచర్లలో పోలీసుల దౌర్జన్యకాండ, గిరిజన రైతులపై థర్డ్ డిగ్రీ, రైతుకు బేడీలు వేసిన ఘటనను నిరసిస్తూ సోమవారం బీఆర్ఎస్ సభ్యులు చేసిన ఆందోళనలతో ఉభయసభలు దద్దరిల్లాయి. బాధిత రైతులకు న్యా యం జరిగేదాకా కాంగ్రెస్ సర్కార్‌ను వదిలేది లేదని గులాబీ పార్టీ హెచ్చరించింది. బీఏసీ సమావేశం తర్వాత మధ్యాహ్నం రెండున్నరకు శాసనసభ సమావేశం కాగానే పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యాటక బిల్లుపై చర్చ ప్రారంభించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సభ్యులు ముందుగా లగచర్ల గిరిజన రైతులపై పోలీసులు సాగించిన దమనకాండపై చర్చించేందుకు అనుమతించాలని పట్టుబట్టారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ లగచర్ల రైతులపై పోలీసు దౌర్జన్యకాండను నిరసిస్తూ ఆందోళన చేపట్టారు. ఈ అంశంపై తాము ఇచ్చిన వాయిదా తీర్మానాలను ఆమోదించి చర్చ చేపట్టాలని డిమాండ్ చేశారు. లగచర్లలో ఫార్మా పేరిట ప్రభుత్వ నిర్బంధ భూసేకరణను ప్రతిఘటించిన అమాయక గిరిజన రైతులపై సర్కార్ నిర్బంధకాండ, పోలీసుల థర్డ్ డిగ్రీ ప్రయోగం, నెల రోజులుగా వారిని జైళ్లలో బంధించిన అంశంపై చర్చ కోసం బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు వాయిదా తీర్మానం ఇచ్చారు. దీనిని తిరస్కరిస్తున్నట్టు స్పీకర్ ప్రకటించడంతో బీఆర్ఎస్ సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 'ఇదేమి రా జ్యం ఇదేమి రాజ్యం.. దొంగల రాజ్యం దోపిడి రాజ్యం' 'సహీచలేగా సహీచలేగా.. తానాషాహీ సహీచలేగా' 'సహీచలేగా సహీచలేగా.. లాఠీ లూటీ సహీచలేగా' అంటూ పెద్దపెట్టున నినదించారు. శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జోక్యం చేసుకుంటూ, విపక్ష సభ్యులు సభాసంప్రదాయాలు పాటించాలని కోరారు. ఆందోళన విరమించాలని, మాట్లాడే అవకాశం కల్పిస్తామని సభాపతి సూచించారు. బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన కొనసాగించడంతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రూల్ బుక్‌లోని అంశాలను చదివి వినిపించారు. సభలో నినాదాలు చేయడం, ప్లకార్డులు ప్రదర్శించడం నిబంధనలకు విరుద్ధమని చెప్పారు. అయినా బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన కొనసాగించడంతో నిరసన మధ్యనే మంత్రి జూపల్లి ప్రసంగం కొనసాగించాలని స్పీకర్ సూచించారు. విపక్ష సభ్యుల వద్ద ఉన్న ప్లకార్డులను తీసుకోవాలని మార్షల్స్‌కు స్పీకర్ ఆదేశించారు. మార్షల్స్ దగ్గరకు రావడంతో బీఆర్ఎస్ సభ్యులు స్పీకర్ పోడియంవైపు దూసుకెళ్లారు. బీఆర్ఎస్ సభ్యుల నినాదాలు, ప్లకార్డులు తీసుకునేందుకు మార్షల్స్ ప్రయత్నించడంతో కాసేపు ఉద్రిక్తత ఏర్పడింది. దీంతో సభను స్పీకర్ మంగళవారానికి వాయిదా వేశారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోతే ఎంఐఎం ఊరుకోదు

- ఆందోళన చేయటానికి సిద్ధంగా ఉన్నాం : అక్బరుద్దీన్ ఓవైసీ



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 17:** ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోతే ఎంఐఎం ఊరుకోదు అని ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ హెచ్చరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని బకాయిలను బీఆర్ఎస్ ప్రభుత్వం చెల్లించింది. బీఆర్ఎస్ పెట్టిన బకాయిలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించాల్సిందే అని ఓవైసీ డిమాండ్ చేశారు. శాసనసభలో జీరో అవర్ సందర్భంగా ఎమ్మెల్యే ఓవైసీ ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశాన్ని ప్రస్తావించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకపోవడం వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు, కాలేజీల యాజమాన్యాలు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ నిధుల విడుదల చేయకపోవడంతో 7 లక్షల మంది విద్యార్థులు ప్రతి ఏడాది నష్టపోతున్నారు. ఈ నిధులు విడుదల కాకపో వడంతో విద్యార్థులకు యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. విద్యార్థుల వద్ద ఫీజులు వసూలు చేసి కాలేజీలు నడుపుతున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఆగిపోవడం కారణంగా.. 20 లక్షల మంది విద్యార్థులు తీవ్రంగా బాధపడుతున్నారు. 4 లక్షల మంది టీచింగ్ స్టాఫ్ సమయానికి జీతాలు పొందలేకపోతున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం మరిచిపోవద్దు అని ఎమ్మెల్యే అక్బరుద్దీన్ సూచించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఆగిపోవడంతో చాలా కాలేజీలు మూతపడుతున్నాయి. ఏడాది కాలం నుంచి ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు కూడా విడుదల చేయడం లేదు. ఇది బర్నింగ్ ఇష్యూ. దయచేసి అడుగుతున్నా.. సగంలో సగం అయినా నిధులు విడుదల చేయాలి. విద్యార్థుల జీవితాలతో ఎందుకు ఆడుకుంటున్నారు. ఏదో నోట్ చేసుకుంటున్నాం.. అని మంత్రులు చెప్పొద్దు. ఈ విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మరిచిపోవద్దు. తప్పకుండా నిధులు విడుదల చేయండి. ఫీజు రియింబర్స్‌మెంట్ చెల్లించడం ప్రభుత్వాల బాధ్యత. నిధులు విడుదల చేయకపోతే ఎంఐఎం పార్టీ ఆందోళనలు చేపడుతుంది. నిరసనలు వ్యక్తం చేస్తాం. అన్ని పార్టీలు మద్దతు పలకాల్సిన అవసరం ఉంది అని ఎమ్మెల్యే ఓవైసీ కోరారు. ఇక ఇదే అంశంపై మాట్లాడేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రయత్నించగా, స్పీకర్ మైక్ ఇవ్వలేదు.

# లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలి

- డాక్టర్ బాబా సాయబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం
- మండల పార్టీ అధ్యక్షులు ఈదురు.ఐలయ్య డిమాండ్

**తొలి అక్షరం/పెద్దవంగర డిసెంబర్ 17:** పెద్దవంగర ఎక్స రోడ్డు దగ్గర లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించటం జరిగింది. మండల అధ్యక్షులు ఈదురు ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతన్నలపై జరుగుతున్న అరాచకాలను అణిచివేతల నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరాచకాల నుంచి లగచర్ల రైతన్నలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగున రాజ్యాంగాన్ని కాలరాస్తుంది అన్నిటికంటే ముఖ్యంగా దళిత గిరిజనులు ఈ రాజ్యాంగ వ్యతిరేక చర్యల వల్ల తీవ్రంగా అణిచివేతకు గురవుతున్నారు అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గం లోని కొడంగల్ లో లగచర్లలో పేద రైతన్నల భూములను బలవంతంగా లాక్కునేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తున్నది ఓసారి ఫార్మా విలేజ్ అని మరోసారి ఇండస్ట్రియల్ అని మాయమాటలు చెబుతూ ఏదోలాగా రైతన్నల భూములను లాక్కొని



ఆదానికి తన అల్లుడికి అప్పజెప్పాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైల్లో నిర్బంధించి రైతన్నల చేతుల బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ అణిచివేత విధానాలకు నిరసనగా రైతన్నలపై నమోదు చేసి అక్రమ కేసులు ఎత్తివేసి వారిని వెంటనే విడుదల చేయాలని రైతన్నల కుటుంబాలను వేధించడం హింసించడం ఆపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ వి.రామచంద్రయ్య చర్మ. మండల పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీరాం.సంజయ్. నాయకులు శ్రీరాం. సుధీర్.మండల పార్టీ ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న. మాజీ సర్పంచ్లు ధరవత్ భీమా నాయక్. జాటోతు




హెమాని.నునవత్ బాలు నాయక్. చింతల భాస్కర్. దుంపల సమ్మయ్య. రసాల సమ్మయ్య. మాజీ ఎంపీటీసీలు ఎర్ర వెంకన్న. గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆరుట్ల వెంకట్ రెడ్డి.అంగోతూ సీత్య నాయక్.నిమ్మల విజయ. జాటోతు కిషన్ నాయక్.భూక్యా శ్రీను.మాజీ ఉప్పసర్పంచ్ శ్రీరాం రాము. గిరిజన నాయకులు జాటోతు శంకర్.భూక్యా రవి. జాటోతు రవి.వెంకటేష్. యండి ఇమామ్. పోతుగంటి శ్రీశైలం. ఓరుగంటి సోమనర్సయ్య. యూత్ నాయకులు బొల్లు సతీష్. శ్రీరాం నవీన్.బాలకృష్ణ .చిప్పల శంకర్. మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలుక భిక్షపతి.గద్దల వెంకన్న.ధరమరపు యాకయ్య.అశోక్ గౌడ్. రాయరపు స్వామి.బీసు శ్రీను. మంకాలి యకయ్య.తదితరులు పాల్గొన్నారు.

# నాడు కేసీర్ పాలనలో రైతులకు వరాలు... నేడు రైతులపై కేసులు

- ఇది కాంగ్రెస్ ప్రభుత్వం తీరు
- రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వమే జైల్లో వేయడం సిగ్గుచేటు
- లగచర్ల రైతులపై కేసులను ఎత్తివేసి, జైలు నుండి విడుదల చేయాలి
- షాద్‌నగర్ పట్టణ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం
- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ డిమాండ్

**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్17:** నాటి కేసీఆర్ పాలనలో రైతులకు సంక్షేమ ఫలాలను అందించి, అడగకుండానే వరాలను కురిపిస్తే, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆదుకోవాల్సింది పోయి వారిపై అక్రమ కేసులను బనాయిస్తూ, జైల్ కు పంపుతూ తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం సరికాదని, ఈ తరహా పాలన రాష్ట్రంలో కొనసాగడం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మంగళవారం షాద్ నగర్



పట్టణంలో లగచర్ల రైతులను జైలు నుండి విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసనలు తెలిపిన అనంతరం మాట్లాడారు. గడిచిన ఏడాది కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏం చేసిందో చెప్పాలని, పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకుండా, రైతు భరోసా నిధులను వేయకుండా రైతులను అప్పులపాలు చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కిందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సీఎం సొంత నియోజకవర్గంలో రైతులను జైలు పాలు చేయడం దేనికి నిదర్శనం అని, ఫార్మా పేరుతో పేద రైతుల భూములను కాజేసేందుకు ప్రయత్నిస్తే రైతులు ఊరుకుంటారా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో ఫార్మా అభివృద్ధి కోసం వేల ఎకరాల భూమిని సిద్ధం చేసిందని, ఏవైనా పరిశ్రమలను నిర్మించాలంటే ఆ ప్రాంతంలో ఏర్పాటు చేసే అవకాశం ఉన్నప్పటికీ, లగచర్ల ప్రాంతంలో భూసేకరణ చేపట్టడం లో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఇబ్బందులకు గురి చేస్తూ, ప్రతిపక్ష పార్టీగా ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, అర్థం లేని ఆరోపణలు చేస్తూ కాలయాపనం చేయడం తప్ప, ప్రజాసంక్షేమంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి దృష్టి లేదని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ప్రజా వ్యతిరేకతను గ్రహించి పాలనా సజావుగా సాగే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువనాయకులు వై. రవీందర్ యాదవ్, సీనియర్ నాయకులు వంకాయల నారాయణ రెడ్డి, కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ ఎం.ఎస్.నటరాజన్, మాజీ ఎస్సి ఎస్టీ కమిషన్ మెంబర్ రాంబాల్ నాయక్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, రాజ్యలక్ష్మి, ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు, పీఎ సీఎస్ చైర్మన్లు, మాజీ జడ్పీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ లు, బీఆర్ఎస్ యువత విభాగం, విద్యార్థి విభాగం, అనుబంధ విభాగాల శ్రేణులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

# విద్య హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి..!!

- విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు, మెను పాటించని వార్డెన్లపై కఠిన చర్యలు తీసుకోవాలి..
- గుగులోతు సూర్య ప్రకాష్ ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్..




**తొలి అక్షరం/నెల్లికుదురు,(మహబూబాబాద్)డిసెంబర్ 17:** విద్య హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఎస్ ఎఫ్ ఐ జిల్లా కో కన్వీనర్ గుగ్లోత్ సూర్యప్రకాష్ కోరారు.మంగళ వారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని పెద్ద గూడూరులో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ గుగులోతు సూర్య ప్రకాష్ మాట్లాడుతూ,ఈనెల 26,27 తేదీలలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశంలో నిర్వహిస్తున్నమని సమావే శాలను విద్యార్థి లోకమంతా జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబి స్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై సమరసిల పోరాటాల పై భవిష్యత్తు కార్యచరణ ప్రకటించనున్నట్లు తెలిపారు,రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పేరుతో కొనసాగిస్తున్న కాంగ్రెస్ పాలనలో విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయిపోయిందని, ఫుడ్ పాయిజన్లు ఘటన తో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, అదేవిధంగా పెండింగ్ లో ఉన్న 8 వేలకోట్ల రూపాయల స్కాలర్ షిఫ్ లు విడుదల చేయకుండా జాతీయం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.అదే విధంగా ఈ గిరిజన జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద చదువుకునే పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు దాదాపు 1.25 కోట్లు పెండింగ్లో ఉన్న నిధులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు,అదేవిధంగా మండలంలో ఆశ్రమ పాఠశాలలో సమయపాలన పాటించకుండా, విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించని వార్డెన్లపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు భూక్యా రాజేష్,మండల నాయకులు సందీప్, చిన్న, అశోక్, వినయ్, చరణ్, రేవంత్, ప్రణయ్,తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి

- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి

**తొలి అక్షరం/గణపురం:** లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి అన్నారు. టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశిల మేరకు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని చెల్పూర్ గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో రైతులపై జరుగుతున్న అన్యాయాలకు నిరసనగా, లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహ రావు, మాజీ పిఎసిఎస్ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రా రెడ్డి, మాజీ సర్పంచ్ లు నడిపెల్లి మధుసూదన్ రావు, తోట మానస శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మంద అశోక్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ఎండి రజియా, సినియర్ నాయకులు బైరగాని కుమారస్వామి, కొల రవి, బొప్పనపల్లీ రాజయ్య, ఎండి ఆంజద్,మండల మహిళ అధ్యక్షురాలు మేకల రజిత, పోనగంటి విజయ , యూత్ నాయకులు ఈర్ల రాజు, కర్రే ప్రవీణ్, మామిడి రమణకర్ తదితరులు పాల్గొన్నారు.



# సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో అల్పాహారం



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్17:** ప్రభుత్వం బడి ఈడు పిల్లలు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకునే విధంగా ఉన్నతమైన బోధనా విలువలతో పాటు మధ్యాహ్న భోజనం లాంటి పథకం ప్రభుత్వ పాఠశాలలో అమలు చేస్తున్న ప్పటికీ ఎంతో కొంత సహకారం అందించేందుకు కొన్ని ప్రభుత్వ పాఠశాలలో సత్య సాయి సేవ ట్రస్ట్ స్వచ్ఛందంగా విద్యార్థులకు అల్పాహారాన్ని అందించేందుకు ముందుకొస్తున్నది. ఈ క్రమంలో వరంగల్ జిల్లా సంగెం మండలానికి చెందిన తిమ్మాపురం ప్రభుత్వ పాఠశాలలో అక్కడున్న ప్రధానోపాధ్యాయురాలు చొరవతో సత్య సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో సంస్థ వారు ఉదయం పూట విద్యార్థులు హాజరయ్యే సమయం ముందు ప్రతిరోజు పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు వివిధ రకాలైన వంటకాలతో అల్పాహారాన్ని అందిస్తుండటంతో విద్యార్థులు ప్రార్థన సమయానికి ముందే అధిక సంఖ్యలో హాజరవుతుండడం విద్యార్థుల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతుండడం జరుగుతున్నది. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించడమే కాకుండా సంబంధిత ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల సమన్వయంతో ఇలాంటి సేవా ట్రస్ట్ సంస్థ ఉదయం పూట అల్పాహారాన్ని విద్యార్థులకు అందించడానికి ముందుకు వస్తుండడం గమనార్హం.

# పోచమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పించిన రామాలయం కమిటీ సభ్యులు



**తొలి అక్షరం/గణపురం:** మండల కేంద్రంలోని పోచమ్మ తల్లికి రామాలయ కమిటీ సభ్యులు మొక్కులు చెల్లించారు. శ్రీ పట్టాభి సీతారామ చంద్ర స్వామి వారి ఆలయలో ధనుర్మాస ఉత్సవాలు నిర్విఘ్నంగా కొనసాగాలని రామాలయ కమిటీ సభ్యులు గణపురం పోచమ్మ అమ్మవారి కి పట్టు వస్త్రాలు పసుపు కుంకుమ పూలు పండ్లను అమ్మవారికి సమర్పించారు. ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన గౌడ్ రామాలయం కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# శాసనమండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీల బృందం నిరసన..

- ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీల బృందం



**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్17:** లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా.. రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ శాసన మండలి వద్ద నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు.

# మరిపెడ మున్సిపాలిటీలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే

● పాల్గొన్న మరిపెడ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ జాటోత్ సురేష్ నాయక్



**తొలి అక్షరం/మరిపెడ డిసెంబర్ 17:** మహబూబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గంలోని మరిపెడ మున్సిపాలిటీ లోని 14వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సర్వే కార్యక్రమాన్ని విస్తృతంగా మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు మరిపెడ శివాలయం,గాంధీ బజార్లో మంగళవారం 14 వ వార్డు ఇంచార్జ్, మరిపెడ మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జాటోత్ సురేష్ నాయక్ సర్వేలో భాగంగా ప్రజలతో కాసేపు వారు మాట్లాడి పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు.14 వార్డు ఇంచార్జ్ఆఫీసర్ ప్రభాకర్, జిల్లా మైనారిటీ ప్రధాన కార్యదర్శి అప్సర్, సీనియర్ నాయకులు గంధసిరి వీరభద్ర, రెంటాల శీను,పడిదం రాధిక, ఇందిరమ్మ కమిటీ సభ్యులు. తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో ప్రతి పేదవాడికి న్యాయం..

● డిసిసి ఉపాధ్యక్షులు గుగ్లోతు బాలాజీ నాయక్..



**తొలి అక్షరం/నెల్లికుదురు,డిసెంబర్ 17:** ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రతి పేద వాడికి న్యాయం జరుగుతుందని డిసిసి ఉపాధ్యక్షులు గుగ్లోతు బాలాజీ నాయక్ అన్నారు.నెల్లికుదురు మండలం రతిరాం తండా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఏంపిక కోసం అధికారులు ఆన్లైన్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ నాయక్ మాట్లాడుతూ 2023 సంవత్సరంలో ఎన్నికల్లో అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని అన్నారు. మన తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే చెప్పిన ప్రకారం ఇండ్లు ఇస్తున్నాం,లబ్ధిదారుల ఎంపిక పక్షపాతం లేకుండా ఇందిరమ్మ ఇండ్ల కోసం ఆన్లైన్ సర్వే నిర్వహిస్తున్న అధికారికి గ్రామ ప్రజలందరూ సహకరిస్తూ గ్రామ అభివృద్ధికి అందరూ తోడ్పడాలని, మన గ్రామానికి వచ్చిన అధికారి కి సర్వే నిర్వహిస్తున్నప్పుడు వారు అడిగెటివి ఆధార్ కార్డ్ లేదా రేషన్ కార్డు ఉన్న ప్రజలందరూ గమనించి వారికి చూపించా లన్నారు.ఆన్లైన్ సర్వే నిర్వహిస్తున్నప్పుడు వచ్చిన అధికారికి సహకరించగలరు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్ వెంకన్న మోహన్ నాయక్ హనుమ లక్ష్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అంబులెన్స్ మంజూరు..

● ఎమ్మెల్యే దొంతికి ధన్యవాదాలు తెలిపిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్..



**తొలి అక్షరం/చెన్నారావుపేట డిసెంబర్ 17:** చెన్నారావుపేట మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అంబులెన్స్ వాహనాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మంజూరు చేసినట్టు కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ అన్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ మాట్లాడుతూ గత 10 ఏళ్లు అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని కానీ ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే విధంగా అంబులెన్స్ సౌకర్యాన్ని తీసుకువచ్చారని ఆయన అన్నారు.పేద ప్రజలు ఇబ్బందులకు గురి కావొద్దని వైద్యం త్వరగా అందించాలనే దృఢ సంకల్పంతో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రత్యేక చొరవతో నేడు మండల కేంద్రానికి అంబులెన్స్ సౌకర్యం కల్పించిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మాత్యులు దామోదర రాజ నర్సింహకి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మండల ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియ చేసారు..నర్సంపేట నియోజకవర్గ అభి వృద్దే ధ్యేయంగా ఆహర్నిషలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే దొంతి కి మండల ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి మాజీ ఎంపీపీ కేతిడి వీరా రెడ్డి కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సాదు మధు సుధన్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సంపత్ రెడ్డి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్ల పెల్లి నర్సయ్య గౌడ్ జోరు వీరయ్య గౌడ్ యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కందిక ప్రవీణ్ కుమార్ నాయకులు చేవ్వ వెంకన్న మెంతుల రమేష్ నారాయణ రెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ వ్యాప్తంగా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత విగ్రహాలకి వినతి

● లగచర్ల బాధిత రైతులకు మద్దతుగా నిరసనలు చేపట్టాలి

● మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**తొలిఅక్షరం/నర్సంపేటడిసెంబర్17:** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశానుసారం నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పిలుపు మేరకు నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలలో అంబేత్కర్ విగ్రహాలకి వినతి పత్రాలను అందచేసిన బిఆర్ఎస్ నర్సంపేట నియోజకవర్గ పార్టీ శ్రేణులు లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి,వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి,రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్, ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ,అణిచివేత విధానాలకు నిరసనగా రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి,వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఒడీసీఎంస్ ఛైర్మెన్లు,పట్టణ పార్టీ అధ్యక్షులు,జిల్లా పార్టీ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్లు,మాజీ ఎంపీపీలు, జడ్పిటిసిలు, సర్పంచ్లు, ఎంపిటిసి, కౌన్సిలర్స్,మండల నాయకులు మండల అనుబంధ కమిటీ బాధ్యలు,యూత్ నాయకులు,పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# వార్డులో ఎక్కడి సమస్యలు అక్కడే...!!

● 12వ వార్డులో పేరుకుపోయిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలి.. ● సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు కుమ్మరికుంట్ల నాగన్న..



**తొలి అక్షరం/నెల్లికుదురు,డిసెంబర్ 17:** మహబూబాబాద్ జి హెచ్ ఎంసి పరిధిలోని వార్ధులో ఎక్కడి సమస్యలు అక్కడే డిస్థవేసినయాని సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు కుమ్మరికుంట్ల నాగన్న ఆరోపించారు. మంగళ వారం సి పి యం పార్టీ ఆధ్వర్యంలో సమస్యల అధ్యయనం ఇంటింటికి సిపిఎం కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ కాలనీ స్నేహనగర్ బస్టాండ్ మెయిన్ రోడ్, మార్కండేయ గుడిసందులో సర్వే నిర్వహించడం జరిగింది ఈ సర్వేను ఉద్దేశించి సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు కుమ్మరి కుంట్ల నాగన్న మాట్లాడుతూ సిసి రోడ్లు సైడ్ కాలువలు పింఛన్లు రేషన్ కార్డులు కూలీలకు పని దొరకక చాలా ఇబ్బందులు పడతా ఉన్నారని,వారికి ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.పాలకమండలి మారిన కానీ వార్డ్ లో ఉన్న సమస్య లు మాత్రం ఇప్పటికైనా ఉన్నటువంటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేకపోతే రేపు రాబోయే కాలంలో వార్డులో ఉన్న ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. మామిండ్ల నరసింహారావు,రామూర్తి ,తాజ్ పాష ఉపేందర్ రామ స్వామి శ్రీను వెంకన్న మల్లయ్య శ్రీనివాస్ రెడ్డి కృష్ణ శివ రాణి మెహన్ రఘు తదితరులు పాల్గొన్నారు.

యువ నాయకుడు కంది కృష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాతకి వినతి

# బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎమ్మెల్యేపెద్దిల ఆదేశాల మేరకు నిరసన

**తొలిఅక్షరం/చెన్నారావుపేట, డిసెంబర్17:** మండలంకేంద్రంలో బీ.ఆర్.ఎస్. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,బి ఆర్ ఎస్ నర్సంపేట మాజీశాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణలో లాఠీరాజ్యం మరియు లూటీ రాజ్యం నడుస్తుంది అని తెలియజేస్తూ,లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి తెలియజేస్తూ వినతి పత్రం అందిస్తూ వినూత్నంగా నిరసన తెలియజేయడం జరిగింది ఈసందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు కంది కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ... అరాచక,దుర్మార్గ, నికృష్టమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారుఅని.చెయ్యని తప్పుకు, భూమిని నమ్ముకున్న పేద రైతులను తీవ్రంగా మానసికంగా హింసకు గురి చేయడం జరుగుతుందని తెలియజేశారు.కేవలం తమ భూమి తమకే ఉండాలని కోరుకున్నందుకు,తమ భూమిని ప్రభుత్వం గుంజు కుంటుంటే ప్రతిఘటించిన పాపానికి కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల గిరిజన,దళిత,బలహీన వర్గాల రైతులను జైల్లో పెట్టిన ప్రభుత్వం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ అని తెలియజేయడంతో పాట భూములు ఇవ్వని వారి పై అప్రజాస్వామికంగా కేసులు పెట్టి, వారిని థర్డ్ డిగ్రీ టార్చర్‌కు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



# ఎల్లమ్మ తల్లికి పూజలు చేసిన అయ్యప్ప స్వాములు




**తొలి అక్షరం/గణపురం:** మండల కేంద్రంలో రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో మంగళవారం గురు స్వాముల మామిళ్ళ కృష్ణస్వామి, యామా సుధీర్ గురుస్వామి, మోహన్ గురు స్వామిలో ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ పూజలో గుర్రం తిరుపతి స్వామి, తాళ్లపల్లి హర్షవర్ధన్ స్వామి, మార్క సాయి స్వామి, ధనరాజ్ స్వామి, రోహిత్ స్వామి, రాకేశ్ స్వామి, లావుడ్య వినోద్ స్వామి, స్వామి, భాస్కర్ స్వామి, రాజు స్వామి,దూలం శివ స్వామి, గౌడ సంఘం అధ్యక్షులు మాదాసు రవి గౌడ్ ,ల్యదల్ల సమ్మయ్య గౌడ్, బుర రాజ్ గోపాల్ గౌడ్, మార్క మొగిలి గౌడ్ లు పూజలు చేసినారు.

# ఇందిరమ్మ ఇండ్లు యాప్‌లో ప్రతి ఒక్క లబ్ధిదారుల వివరాలు నమోదు సేకరణ

**తొలి అక్షరం/రామగిరి:** మంగళవారం ఎస్సీ కాలనీలో వివరాల నమోదు ప్రక్రియ ప్రారంభించిన గ్రామ కార్యదర్శి ఎం.వేణుగోపాల్ ఫీల్డ్ అసిస్టెంట్ కన్నూరి రాజయ్య,లబ్ది దారులు బొడ్డు సాయమ్మ బొడ్డు స్వర్ణ లత సర్వే ఇన్స్పెక్షన్ కై వచ్చిన ఎంపీడీఓ శైలజ రాణి ఎంపీవో ఉమేష్,సర్వేని పరిశీలించిన ముత్తారం మండలం మాజీ జెడ్పీటీసి మైదం భారతి వరప్రసాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతల శ్రీనివాస్ రెడ్డి గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు కన్నూరి శ్రీకాంత్,కన్నూరి కిరణ్,బొడ్డు కృష్ణ చిప్పకుర్తి స్వామి,గోడిశేల రామస్వామి,గొడిశేల రాజయ్య,గొడిశేల ఓదెలు,గొడిశేల శివరాంలు పాల్గొన్నారు.

# రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల ఆకస్మిక దాడి

**తొలి అక్షరం/సుల్తానాబాద్:** రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపీఎస్,(ఐజి) ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్ఐ రాజేష్,టాస్క్ ఫోర్సు సిబ్బంది కలిసి పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గర్రెపల్లి గ్రామ శివారు ప్రాంతంలో, కొంతమంది జూదరులు రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరం పై ఆకస్మిక దాడి నిర్వహించి పేకాట ఆడుతున్న ఏడుగురు పేకాట రాయుళ్ళని పట్టుకుని వారి వద్ద నుండి 10480/–రూపాయల నగదు,ఏడు సెల్ ఫోన్లు ని స్వాధీనం చేసుకొని తదుపరి విచారణ నిమిత్తం సుల్తానాబాద్ పోలీస్ వారికి అప్పగించడం జరిగింది.

# భూపాలపల్లి జిల్లా పలిమెల తహసిల్దార్‌పై సస్పెండ్

**తొలి అక్షరం/భూపాలపల్లి, డిసెంబర్ 17:** అక్రమానికి పాల్పడ్డ మరో అవినీతి అధికారిపై వేటు పడింది,జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పలిమెల తహసీల్దార్ సయ్యద్ సర్వర్ ను సస్పెం డ్ చేస్తూ జిల్లా కలెక్టర్ సి సి యల్ ఏకు సమాచారం అందించారు.పలిమెల తహసీల్దార్ సయ్యద్ సర్వర్ 102 ఎకరాల భూమి డెక్కన్ సిమెంట్ కు రిజిస్ట్రేషన్ చేయడంలో అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపణలు రావడంతో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ విచారణ చేపట్టారు.శనివారం విచారణ చేపట్టి నివేదికను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు అంద జేశారు. దీంతో జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేస్తూ హైదరా బాద్ సీసీ యల్ ఏ కు సమాచారం ఇచ్చారు. దీంతో తాసిల్దార్ సయ్యద్ సర్వర్ కు వేటు పడే అవకాశం ఉంది.

# సమ్మె చేస్తున్నా ఓబీ కంపెనీ కార్మికులు

**తొలి అక్షరం/రామగిరి:** ఆర్జి 3 ఓసీపీ 2 సింగరేణి కాలరీస్ కంపెనీ లో సి5 ఇంజనీరింగ్ ప్రయివేట్ ఓబీ కంపెనీలో పని చేసే డ్రైవర్లు, సూపర్వైజర్స్,షావల్ ఆపరేటర్లు, డోజర్ ఆపరేటర్లు, మెకానిక్ లు,హెల్పర్లు సుమారు పదిహేను వందల మంది కార్మికులకు గత ఐదు నెలలుగా ప్రావిడెంట్ ఫండ్(పీ.ఎఫ్)జమ చేయకుండా మరియు ఈ నెల జీతాలు ఇవ్వకుండా సి5 యాజమాన్యం జాప్యం చేయడం వల్ల కార్మికులు ఇబ్బందులకు గురికావడం జరుగుతుంది. గతంలో కూడ ఇలాంటి పరిస్థితులు నెలకొన్నప్పటికి పరిస్థితులను చక్కదిద్దకుండా యాజమాన్యం జాప్యం చేయడంతో రెండు రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్నారు.



# ఇక ఐదేళ్లకు ఒకసారి చేంజ్ తథ్యం!!

**• స్థానిక సంస్థల రిజర్వేషన్ మార్పు... • ఇద్దరికన్న ఎక్కువ పిల్లలు ఉన్న అర్హులు.. • మండలంలోని కనీసం ఐదు ఎంపీటీసీల సంఖ్య పెంపు..**

**తొలి అక్షరం/నెల్లికుదురు,డిసెంబర్ 17:** గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఐదేండ్లకోసారి రిజర్వేషన్లు మారను న్నాయి.సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, జడ్పీ చైర్మన్ల రిజర్వేషన్లు ప్రస్తుత ఎన్నికల్లో చేంజ్ కానున్నాయి.రిజర్వేషన్లు వరుసగా రెండు సార్లు కాకుండా ఒకే సారి ఉండే విధంగా పంచాయతీరాజ్ చట్టం 2018లో ప్రభుత్వం మార్పులు చేసింది. ఇద్దరి కన్నా ఎక్కువ మంది పిల్లలు ఉన్న వారు సైతం గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు సోమవారం అసెంబ్లీలో మూడు గంటల పాటు జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు సమాచారం.

**ప్రతి ఒక్కసారి రిజర్వేషన్లు మార్పు..** గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధనలలో రాష్ట్ర ప్రభుత్వం మార్పులు చేసింది. ఇప్పటి వరకు ఒక సారి రిజర్వేషన్ ఖరారు అది పదేండ్ల పాటు (రెండు టర్ములు) కొనసాగేది.కానీ ప్రస్తుత ప్రభుత్వం దానిని ఒక టర్మ్‌కు కుదించింది. దీని ప్రకారం ప్రతి ఐదేండ్లకోసారి రిజర్వేషన్లు మారనున్నాయి. రిజర్వేషన్‌ను ఒక సారరే (ఒక టర్మ్) అమలు చేయాలని వినతులు వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు, ఈ మేరకు చట్టానికి ప్రతిపాదించిన సవరణలకు




కేబినేట్‌ఆమోదం తెలిపింది. చట్ట సవరణతో గ్రామీణ ప్రాంతాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ, జడ్పీ చైర్మన్‌లకు సంబంధించిన అన్ని రిజర్వేషన్లమారనున్నాయి. లిఇద్దరి కన్నా ఎక్కువ మంది పిల్లలున్నా పోటీ ఇద్దరు కన్నా ఎక్కువ మంది పిల్లలు ఉన్న తల్లిదండ్రులు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి ఇప్పటి వరకు అనుమతి లేదు. దీంతో ముగ్గురు, అంత కన్నా ఎక్కువగా పిల్లలున్న వారు పోటీ చేసేందుకు అనర్హులుగా ఉండేవారు. అలాంటి వారికి సైతం ఎన్నికల్లో పోటీకి అవకాశం కల్పించాలని కొంత కాలంగా వినతులు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో చట్టానికి ప్రభుత్వం సవరణలు చేసింది. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంత మంది పిల్లలు ఉన్నా పోటీ చేయవచ్చుననే నిబంధన ఆమ లుతోఎన్నికల్లో పోటీ చేసే ఆశావహులు ఆశలు రేకెత్తుతున్నాయి. ప్రతి మండలానికీ కనీసం ఐదు ఎంపీటీసీ స్థానాలు ప్రతి మండలంలో కనీసం ఐదుగురు ఎంపీటీసీ సభ్యులు ఉండేలా ప్రభుత్వం చట్టానికి సవరణలు తీసుకొచ్చింది. ఈ నిర్ణయం ద్వారా తక్కువ జనాభా ఉన్న గ్రామీణ మండలాల్లోనూ కనీసం ఐదుగురు ఎంపీటీసీ సభ్యులు ఉండనున్నారు. ఎంపీపీ ఎన్నిక సమయంలో ఎలాంటి సమస్య రాకుండా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. స్థానిక సంస్థల్లో ఓటరు జాబితాలో ఓటరు చేరడానికి అర్హత తేదీని సైతం మార్చారు. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటరుగా నమోదు చేసుకునేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రతి ఏడాదికి ఒకసారి అవకాశం కల్పించేది. కానీ తాజాగా ఏప్రిల్, జూలై, అక్టోబరు ఒకటో తేదీని (ఏడాదిలో మూడు సార్లు) అర్హత తేదీగా మార్చారు. కేంద్ర ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా చట్టంలో మార్పులు చేశారు.

**సర్పంచ్‌లను తొలగించేందుకు కలెక్టర్లకు మరిన్ని పవర్స్...**

సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లను తొలగించే విషయంలో కలెక్టర్‌లకు మరిన్ని అధికారాలు ఇస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకున్నది. దీనితో పాటుగా అనర్హత వేటు వేసే విషయంలోనూ చట్ట సవరణ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ఖర్చు, ఈవీఎంలు, బ్యాలెట్బాక్సుల వినియోగం విషయంలోనూ చట్ట సవరణకు ఆమోదం తెలిపారు. వీటితో పాటుగా అసెంబ్లీలో ఆమోదించనున్న పలు బిల్లులకూ కేబినెట్ ఆమోదం తెలపనున్నది. ఓఆర్ఆర్లోపలి 51 గ్రామ పంచాయతీలను దగ్గర్లోని మున్సిపాలిటీల్లో వీలినం చేయడం, హైడ్రా చట్టానికి సైతం కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

# రైతుల చేతులకు సంకెళ్ళు వేసి దేశద్రోహులా చిత్రికరించడం సిగ్గుచేటు

**• బిఆర్ఎస్ జిల్లా నాయకులు బండి రమేష్**

**తొలి అక్షరం/నరసింహుల పేట డిసెంబర్ 17:** లగచర్ల రైతన్నలను కాపాడాలని డా శ్. బాబాసాహెబ్ అంబేద్కర్ వినతి పత్రం అందచేసిన బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు బండి రమేష్ ఆధ్వర్యంలో మంగళవారంఅంబేద్కర్ వినతి పత్రం అందజేసి అనంతరం ఆయన మాట్లాడుతూరేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం లగచర్ల రైతులపై చేస్తున్న అరాచకాల నుండి కాపాడాలని మాజీ మంత్రి,బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు ఆదేశానుసారం బి ఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులు,జాగృతి నాయకులు కలిసి మండల కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి లగచర్ల రైతులను కాపాడాలని కోరుతూ వినతి పత్రాన్ని అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.పరిశ్రమల నెపంతో రైతుల నుండి బలవంతంగా భూములను లాక్కోవాలని చుసిన వారిపై రైతులు తిరగబడితే వారిని అరెస్ట్ చేయడం, అన్నం పెట్టె రైతన్న గుండెపోటుకు గురైతే ఆసుపత్రికీ ఒక్క దేశాద్రోహిలా, ఉగ్రవాదుల మాదిరి చేతులకు బేడీలు వేసి తీసుకురావడం రేవంత్ రెడ్డి



దుర్మార్గపు పాలనకు నిదర్శనం.కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి అధికారంలోకీ వచ్చి సంవత్సర కాలం అయినప్పటికి వాటిని నెరవేర్చకపోగా రేవంత్ రెడ్డి పాలన ప్రజా వ్యతిరేక, రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక, విద్యా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ, రాష్ట్రంలో ఒక్క విద్వాంసం పాలనా చేస్తున్నాడు..ప్రజాస్వామ్యాని కూని చేసే విదంగా కాంగ్రెస్ పార్టీ పరిపాలన చేస్తుంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం ఇకనైనా మీ పద్ధతులు మార్చుకుని, ప్రజాస్వామ్య బద్దంగా ప్రజా పాలనా కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు..లేకపోతే మీ అరాచక పాలనను బి ఆర్ ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు ఎక్కడికి అక్కడ ఎండగడుతూనే ఉంటాం...కాంగ్రెస్ పార్టీ నాయకులను, లీడర్లను గ్రామాలోక్కి రానివ్వకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు.భారత రాజ్యాంగాన్ని అగౌరవపరుస్తూ చెస్తున్న నీ పరిపాలన రాష్ట్రాన్నికి తీరని మచ్చ.సర్పంచుల పరిస్థితిపై ఆవేదన సర్పంచులు తమ పనుల కోసం అప్పులు తెచ్చుకుని, వాటి వడ్డీలు కూడా కట్టలేని పరిస్థితిలో ఉన్నారు. బిల్లులు చెల్లించకపోవడంతో కొందరు ఆత్మహత్యల దారిని వెతుకుతున్నారు” అని ఆవేదన వ్యక్తం చేశారు.15వ ఆర్థిక సంఘం నిధులను ప్రభుత్వమే దుర్వినియోగం చేసిందని ఆరోపించారు. “ఒక్క నెలలోనే పెద్ద కాంట్రాక్టర్లకు 1200 కోట్లు చెల్లించారు, కానీ సర్పంచులకు రావాల్సిన 691 కోట్లు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి” అని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు సురేష్. మండల ప్రధాన కార్యదర్శి శ్రీశైలం. మాజీవార్డు సభ్యులు ఎండి మదర్. గ్రామ పార్టీ అధ్యక్షులు బిచ్చు నాయక్.లింగారెడ్డి. మాజీ సర్పంచ్ సీతారాం నాయక్ . లింగారెడ్డి. నరేష్ నాయక్. తో పాటు రైతులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మన ఊరు..మన బడిపై శాసన మండలిలో ప్రస్తావన

**• మొదలు పెట్టిన పనులకు బిల్లులు చెల్లించాలని గుత్తా సుఖేందర్‌రెడ్డి సూచన**

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 17:** గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన మన ఊరు మన బడి పథకాన్ని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శాసనమండలిలో ప్రస్తావించారు. మన ఊరు మన బడి పథకం కింద మొదలుపెట్టిన పాఠశాలల బిల్లులు చెల్లించి, ఆ పాఠశాలలను పూర్తి చేయండి అని కాంగ్రెస్ ప్రభుత్వానికి గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన మన ఊరు మన బడి పథకం కింద చాలా గ్రామాల్లో పాఠశాల భవనాలు అసంపూర్తిగా ఉన్నాయని తెలిపారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాల్సిన అవసరం ఉందని, ఉదాహరణకు నా ఊర్లోనే మన ఊరు మన బడి పథకం కింద జిల్లా పరిషత్ హైస్కూల్‌ను తీసుకున్నారని, స్లాబ్ వేశారు. గోడలు, కిటికీలు లేవు. ఇప్పుడు కొత్త ప్రభుత్వం.. ఆ పథకాన్ని అమ్మ ఆదర్శ పాఠశాలలుగా మార్చిందని పేర్కొన్నారు. అసంపూర్తిగా మిగిలి ఉన్న భవనాలను పూర్తి చేస్తే బాగుంటుందని అన్నారు. కాబట్టి మీరు మన ఊరు మన బడి పథకం కింద నిర్మించిన భవనాల కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలన్నారు. అంతేకాకుండా మిగిలి ఉన్న పనులను వీలైనంత త్వరగా పూర్తి చేస్తే బాగుంటుందని పేర్కొన్నారు. పిల్లలు చెట్ల కింద కూర్చొనే పరిస్థితి వచ్చిందని, ఎందుకంటే చాలా చోట్ల భవనాలు సగం నిర్మాణాల వద్దే ఆగిపోయాయని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. స్పెషల్ డ్రైవ్ కింద ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని వీటిని పూర్తి చేయాలని మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తీసుకెళ్లారు.

# మెడికల్ పీజీ అభ్యర్థులకు ఊరట




**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 17:** మెడికల్ పీజీ అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. తెలంగాణ స్థానికత ఉండి ఇతర రాష్ట్రాల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ చదివినా, తెలంగాణ స్థానికత లేకుండా ఇక్కడ ఎంబీబీఎస్, బీడీఎస్ చదివిన వారిని కూడా స్థానికులుగా పరిగణించాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇందుకు సంబంధించిన ప్రభుత్వ జీవోను హైకోర్టు నిలిపివేసింది. ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 140ని సవరణ చేయాలని గతంలోనే ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వ జీవోను సవాల్ చేస్తూ మెడికల్ పీజీ విద్యార్థులు హైకోర్టును ఆశ్రయించారు. జీవో 140 ప్రకారం 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు తెలంగాణలో చదవడంతో పాటు ఎంబీబీఎస్ కూడా ఇక్కడే పూర్తి చేసిన వారికి తెలంగాణ స్థానికత కల్పిస్తారు. ఈ జీవో అమలను ప్రస్తుతం హైకోర్టు నిలిపివేసింది.

# ఇళ్లు కూల్చారు సరే...

**• మరీ ఇఎంఐలు ఎవరు కడతారు..? : ఎమ్మెల్సీ కవిత**

**• కొద్దిగా మానవత్వాన్ని చాటుకోండి**



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 17:** కాంగ్రెస్ ప్రభుత్వం కూలగొట్టిన ఇండ్లకు బ్యాంకు నుంచి అప్పులకు ఇఎంఐలు ఉంటే సీఎం రేవంత్‌రెడ్డి కడతాడా అని ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. మూసీ అభివృద్ధి కోసం మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా డీపీఆర్ చేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు శాసనమండలిలో ప్రస్తావించగా.. ఎమ్మెల్సీ కవిత పలు అంశాలపై ప్రశ్నలు సంధించారు. మూసీ నది విషయంలో డీపీఆర్ ఆధారంగా అంచనా వ్యయాలు ఉంటాయని ప్రభుత్వం చెబుతోంది. కానీ రూ. 4100 కోట్లు కావాలని ప్రపంచ బ్యాంకును ప్రభుత్వ ఆశ్రయించినట్లు మాకు నిర్ధిష్టమైన సమాచారం ఉంది. ప్రపంచ బ్యాంకును ప్రభుత్వం ఆశ్రయించిన విషయం వాస్తవమా కాదా..? డీపీఆర్ తయారు కాలేదని ప్రభుత్వం ఈ రోజు సభకు చెప్పింది. ఏ తేదీన ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు సాయం కోరుతూ ప్రతిపాదనలు పంపించింది. మూసీ కోసం రూ. 14,100 కోట్ల వ్యయం అవుతుందని, నిధులతో పాటు అనుమతులు ఇప్పించాలని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఏ ప్రాతిపదికన అడిగారు. ఒక వేళ కేంద్రాన్ని సాయం కోరడం, ప్రపంచ బ్యాంకు సాయం కోరడం వాస్తవమైతే సభను, ప్రజలను ఎందుకు తప్పుదోవపట్టిస్తున్నారు..? సభను తప్పుదోవ పట్టిస్తే అవసరమైతే ప్రివిలేజ్ మోషన్‌ను ప్రవేశపెడుతాం అని కవిత హెచ్చరించారు. మూసీ నదిగర్భంలో నివసించే 309 కుటుంబాలు వాళ్లంతట వాళ్లు ఖాళీ చేసి వెళ్లిపోయారని ప్రభుత్వం చెబుతుందన్నారు. కానీ హృదయవిదారకమైన వీడియోలను చూస్తే ప్రభుత్వం చెబుతున్నది అవసస్తవమని స్పష్టమవుతుందని అన్నారు. ఆ 309 కుటుంబాలు సమ్మతిస్తూ ఏవైనా పత్రాలపై సంతకాలు చేసి ఉంటే అవి సభకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 181 కుటుంబాలు తామంతట తామే కూల్చేసుకొని వెళ్లిపోయారని ప్రభుత్వం చెబుతోందని, ఇది వినడానికి కూడా హాస్యాస్పదంగా ఉందన్నారు. మూసీ నిర్వాసితుల విషయంలో మానవీయ కోణంలో ఆలోచించాలి అని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్సీ కవిత సూచించారు.

## తప్పిపోయిన అబ్బాయిని 10 గంటలలోనే పట్టుకున్న పోలీసులు అభినందించిన ఎస్పీ అశోక్ కుమార్




**తొలి అక్షరం/జగిత్యాల, డిసెంబర్:** జగిత్యాల జిల్లా మెట్ పల్లిలోని ఆదర్శ నగర్ కు చెందిన నాంపల్లి శ్రీరామన్ (17) కనబడుటలేదని పోలీస్ స్టేషన్లో తండ్రి ఫిర్యాదు ఇవ్వగా వెంటనే మిస్సింగ్ కింద కేసు నమోదు చేసి మెట్ పల్లి సీఐ ఆదే శాల మేరకు SI మెట్పల్లి రెండు బృందాలుగా ఏర్పడి ఒక బృం దం జగిత్యాల వైపు మరొక బృందాన్ని నిజామాబాద్ వైపు పంపించి వెతికించగా CDR టెక్నాలజీని ఉపయోగించి మిస్స యిన అబ్బాయి పెద్దపల్లి జిల్లాలోని కొలనూరు రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్నాడనే సమాచారం రాగా వెంటనే పోత్క పల్లి పోలీస్ స్టేషన్‌కి చెందిన బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ శంకరును అలర్ట్ చేయగా అతని సహాయంతో ఆ అబ్బాయిని పట్టుకు న్నారు. మిస్సయిన అబ్బాయిని 10 గంటల్లోనే ట్రేస్ చేసిన మెట్పల్లి సీఐ ఏ నిరంజన్ రెడ్డి మెట్పల్లి, ఎస్ఐ పి కిరణ్ కుమార్ పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మెట్పల్లి డీఎస్పీ లు అభినందించారు.

## అనాథ వృద్ధుడిని చేరదీసిన స్పందన అనాథ వృద్ధుల ఆశ్రమం



**తొలి అక్షరం/రామడుగు, డిసెంబర్ 17 :** రామడుగు మండలం వెలిచాలగ్రామంలో ఉన్న స్పందన అనాథ వృద్ధుల ఆశ్రయం గత కొద్ది రోజుల నుండి కరీంనగర్ బస్టాండ్ లో బిక్షా ఘటన చేస్తూ ఉంటున్న దాసరి సమ్మయ్యఅనే వృద్ధుడు ఇతనికి రెండు కాళ్లు పనిచేయడం లేదు ఎవరైనా ఉన్నారో లేదో కూడా మనకు ఇంకా విషయాలు తెలియపరచలేదు కరీంనగర్ బస్టాండ్ లో ఉన్న పోలీస్ డిపార్ట్మెంట్ వారు స్పందన అనాథ వృద్ధ ఆశ్రమానికి సమాచారం ఇవ్వగా ఆశ్రమం వారు వెంటనే స్పందించి ఆశ్రమం తీసుకువెళ్లి మంచిగా స్నానం చేపిచ్చారు కడుపు నింపుకోవడానికి ఎన్నో కష్టాలు పడుతున్న కాళ్లు లేని దాసరి సమ్మయ్యను చేరదీసినందుకు బస్టాండ్ పోలీసు వారు స్పందన అనాథ ఆశ్రమ నిర్వాహకులు మంచికట్ల శ్రీనివాస్ ని అభినందించారుఈ కార్యక్రమంలో ఎస్సై లక్పతి బి. కవిత ఏ . మానస ఆశ్రమానికి సమాచారం ఇచ్చారు.

## పంచాయతీ కార్మికులను అడ్డుకున్న పోలీసులు



**తొలి అక్షరం/కరీంనగర్, డిసెంబర్ 17:** తిమ్మాపూర్: గ్రామీణ ప్రాంతాలలో గ్రామపంచాయతీ లలో పని చేస్తున్న కార్మికుల న్యాయమైన కోర్కెలను రాష్ట్ర ప్రభుత్వం వెంట నే తీర్చాలని సీపీఐ మండల కార్యదర్శి బోయిని తిరుపతి అన్నా రు. తమ కోర్కెల సాధన కోసం నిర్వహించిన చలో హైద రాబా ద్ కార్యక్రమానికి వెళ్తున్న పంచాయతీ కార్మికులను అడ్డు కొని ఎల్ఎండి పోలీసు స్టేషన్ కు తరలించారు.వారి కిసంఘీ భావన గా వారిని అక్రమంగాఅరెస్టు చేసినందుకు మద్దతుగా నిలిచారు

## గ్రానైట్ తరలిస్తున్న నిబంధనలు పాటించని మైనింగ్ వాహనాలకు జరిమానా



**తొలి అక్షరం/జగిత్యాల, డిసెంబర్ 17 :** జగిత్యాల జిల్లాలో మైనింగ్ ఏడి జై సింగ్, మోటారు వెహికిల్ ఇన్స్పెక్టర్, రాయల్టి ఇన్స్పెక్టర్ తిరుపతి రావులు... సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు.నిబంధనలు పాటించకుండా గ్రానైట్ తరలిస్తున్న వాహనాలకు జరిమానా విధించారు.

# తండాలను గ్రామ పంచాయతీలోనే కొనసాగించాలి

- అసెంబ్లీలో మంత్రిని కోరిన ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు



**తొలి అక్షరం/వర్ధన్నపేట,డిసెంబర్ 17 :** వర్ధన్నపేట మున్సిపల్ పరిధి లోని తండాలలో గత నా అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా తండ వాళ్ళ దగ్గరికి వెళ్తే.. వాళ్ళు మమ్మల్ని మున్సిపాలిటీలో నుంచి తీసి మా తండాలను గ్రామ పంచాయతీలు చేయాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కోరారు. తాను ఎన్నికల ముందు వారి అభ్యర్థిత్వాన్ని స్వీకరించానని, నేను గెలిచిన తర్వాత మీ పరిష్కరిస్తా హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ మేరకు బుధవారం అసెంబ్లీ సమావేశాల్లో తండావాసుల ప్రస్తావనపై మాట్లాడి గ్రామపంచాయతీ గా మార్చే విధంగా కృషి చేయాలని అసెంబ్లీ లో వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు సంబంధిత మంత్రి ని కోరారు. ఇచ్చిన మాట ప్రకారం అసెంబ్లీలో మా ప్రస్తావనపై మాట్లాడి గ్రామపంచాయతీలుగా తీర్చిదిదెందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కి తాండ వాసులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అక్రమ భూకబ్జాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

- మత్తు పదార్థాల పట్ల యువతను మేల్కొల్పాలి
- ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



**తొలి అక్షరం/నర్సంపేట, డిసెంబర్ 17:** సమాజంలో పెరిగిపోతున్న అవినీతి అక్రమాలకు ప్రభుత్వ భూముల కబ్జాలకు వ్యతిరేకంగా పేదలను సమీకరించి యువత పోరాడాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. ఎంసీపీఐ(యు) ఆధ్వర్యంలో పట్టణ యూత్ సమావేశం బాధ్యులు బండారి మల్లేష్ అధ్యక్షతన నర్సంపేట ఓంకార్ భవన్ లో జరిగింది.దీనికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ పెరిగిన జనాభా కనుగుణంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన పాలకులు పెట్టుబడి దారి వర్గాల కనుసన్నల్లో పనిచేస్తూ పాశ్చాత సంస్కృతిని పెంపొందిస్తూ విచ్చలవిడిగా మత్తు పానీయాలను డ్రగ్స్ అశ్లీల చిత్రాలను ప్రోత్సహిస్తూ యువతను తప్పుదోవ పట్టిస్తూ చెడు వ్యసనాల వైపు మళ్లిస్తున్నారని ఈ క్రమంలో యువత శక్తి మొత్తం నిర్వీర్యం అవుతున్నదని మరోవైపు అర్హులైన ప్రజలకు చెందాల్సిన ప్రభుత్వ అసైన్డ్ భూములను అంగ అర్థ బలం కలిగిన వ్యక్తులు ప్రభుత్వ అండదండలతో ఆక్రమించుకొని యదేచ్చగా అమ్మకాలు కొనుగోలు చేపడుతున్న పట్టించుకునే వారే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. నిలువ నీడ లేక పేదలకు వైపు ఇంటి స్థలాలు ఇండ్ల కోసం ఎదురు చూస్తుంటే విలువైన ప్రభుత్వ భూములను కబ్జా చేసి కోట్లు గడిస్తున్న వారికే ప్రభుత్వ యంత్రాంగం అండగా నిలుస్తున్నదని ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ భూముల రక్షణకు యువతలో చేతన నింపేందుకు ప్రభుత్వ ఆస్తుల రక్షణకు పోరాటాలను నిర్మించాలని అందులో యువత ముందు పీఠాన నిలబడాలని పిలుపునిచ్చారు.పట్టణ నాయకులు ఈర్ల రాజు కసుబాల సతీష్ బెజ్జంకి రాజేష్ గడ్డం పవన్ కళ్యాణ్ రతన్ కుమార్ రాజు కుక్కల కార్తీక్ యాకయ్య రాజేష్ బాబా అఖిల్ పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు

- డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి





**తొలి అక్షరం/నర్సంపేట, డిసెంబర్ 17:** నర్సంపేట డిపో ఆవరణలో ఉద్యోగులకు నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి ఆధ్వర్యంలో ఐ.రాజేంద్ర ప్రసాద్ (హైదరాబాద్ ) సైబర్ సెక్యూరిటీ అవర్నెస్ ట్రైనర్ డిపో ఉద్యోగులకు సైబర్ నేరాలు ఎలా జరుగుతున్నాయి వాటి పట్ల మనము ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ముఖ్యంగా మన యొక్క మొబైల్ హాక్ లిచ67చకి డయల్ చేసి తెలుసుకోవడం, ఏపీకె ఫైల్స్ తీసివేయడం, తెలియని వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్ లిఫ్ట్ చేసి ఓటీపీ చెప్పడం మరియు ఓఎల్ఎక్స్ ,లాటరీ, క్రెడిట్ కార్డు వినియోగం గురించి చెప్పి ఎవరికైనా సైబర్ ఫోన్ వచ్చి మీరు మీకు తెలియకుండా వారికి ఓటీపీ చెప్పిన వెంటనే గంట లోపు 1930 నెంబర్ కి కాల్ చేస్తే లేదా 100 కి డయల్ చేసి విషయం తెలియజేయాలని డిపో ఉద్యోగులకు సైబర్ మోసాలబారిన పడకుండా అవగాహనా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట ట్రైని ఎస్ఐ రోహిత్ ,డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ,అసిస్టెంట్ ఇంజనీర్ ప్రభాకర్, ట్రాఫిక్ సూపర్ వైజర్ డిఎస్ నారాయణ, సెక్యూరిటీ హెడ్ వీరా రెడ్డి,ఆఫీస్ స్టాఫ్ మరియు డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని అత్యధిక స్థానాల్లో గెలుపొందే దిశగా పని చేయాలి



**తొలి అక్షరం/చిట్యాల, డిసెంబర్ 17:** భారతీయ జనతా పార్టీ చిట్యాల అధ్యక్షులు బుర్రవెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి బిజెపి జిల్లా ఎన్నికల అధికారి కడగంటి రమేష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి గ్రామీణస్థాయి నుండి ఆదరణ పెరుగుతున్నదని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని అత్యధిక స్థానాల్లో గెలుపొందే దిశగా పనిచేయాలని అదేవిధంగా బూత్ కమిటీలను సమర్థవంతంగా వేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సభ్యత్వ నమోదు ప్రముక్ జాన్నె మొగిలి మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు బీజేవైఎం మండల అధ్యక్షుడు మైదం శ్రీకాంత్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రాయిని శ్రీనివాస్ ఓబీసీ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ శక్తికేంద్ర ఇన్చార్జి శ్రీనివాస్ చింతల రాజేందర్ బూత్ అధ్యక్షుడు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.





# అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన తహసిల్దార్

**తొలి అక్షరం/పరకాల, డిసెంబర్ 17:** నడికుడా మండలంలోని నర్సక్కపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని బుధవారం తహసిల్దార్ నాగరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు.అంగన్వాడి సెంటర్ లో వంట చేసే ప్రదేశాన్ని, స్టాక్ వివరాలు, రికార్డులు కేంద్రానికి వచ్చే చిన్నారుల, బాలింతల వివరాలను అడిగి తెలుసుకున్నారు. తహసిల్దార్ నాగరాజు మాట్లాడుతూ.. పిల్లల హాజరు శాతం పెంచాలని, వారికి నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కే శ్రీదేవి, అంగన్వాడీ టీచర్లు పి సరిత, కోడెపాక సుప్రియ, బి రజిని, కుమారి, ఎం లక్ష్మీ, ఆయాలు రాద, వనజ, ముత్యాల, రమ, గర్భిణీ స్త్రీలు, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్

- లగచర్ల రైతులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి
- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన బిఆర్ఎస్
- బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్గురి తిరుపతి రావు



**తొలి అక్షరం/మొగుళ్లపల్లి, డిసెంబర్ 17 :** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, భూపాలపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు. మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు వినతి పత్రం సమర్పించారు.అనంతరం మండల పార్టీ అధ్యక్షులు బలుగూరి తిరుపతిరావు మాట్లాడుతూ. రాష్ట్రంలో అరాచక, పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. చెయ్యని తప్పుకు, కేవలం తమ భూమి తమకే ఉండాలని కోరుకున్నందుకు,తమ భూమిని ప్రభుత్వం గుంజుకుంటుంటే ప్రతిఘటించిన పాపానికి కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల గిరిజన, దళిత, బలహీన వర్గాల రైతులను జైల్లో పెట్టిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని దుయ్యబట్టారు. తమ భూములు ఇవ్వబోమంటే వారి పై అప్రజాస్వామికంగా కేసులు పెట్టి, వారిని థర్డ్ డిగ్రీ టార్చర్‌కు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోమాజీ జెడ్పిటిసి జోరుక సదయ్య, మాజీ సర్పంచులు బెల్లంకొండ మాధవి శ్యాంసుందర్ రెడ్డి, నైనకంటి ప్రభాకర్ రెడ్డి, దానబోయిన రాములు, నాయకులు చెక్క శ్రీధర్, ముడుపు రవీందర్, దేవునిరికుమార్, అన్నా రెడ్డి జగ్గారావు, మహమ్మద్ రహీం, రమేష్, తూముల నరేందర్, మహమ్మద్ యాకోబు, ఇంగ్లీ రాజు, కత్తి రాజు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బయ్యారం మండల వ్యాపితంగా వీధి కుక్కలకు వింత వ్యాధి

- బయాందోళనలో మండల ప్రజలు





**తొలి అక్షరం/బయ్యారం,డిసెంబర్ 17:** బయ్యారం మండలంలో వీధి కుక్కలకు వింత వ్యాధి సోకడం వల్ల ప్రజలు భయంతో వణికిపోతున్నారు. పాఠశాల విద్యార్థులు బడి పాట పట్టాలంటే ఏ కుక్క ఎటు నుండి కాటు వేస్థుదోన్నన పరిస్థితి నెలకొంది.ఈ మద్య కాలంలో ప్రతి వీధిలో చికెన్ వ్యర్థాలు ఎక్కడ పడితే అక్కడే విదిల్చడంతో వాటిని తింటున్న వీధి కుక్కలు ఎలర్జీతో బాధపడుతూ సంచరిస్తున్నాయి.వీటితో ఉండే పలు కుక్కలకు కూడా ఈ అంటు వ్యాధులు వ్యాపించి తీవ్రమైన ఎలర్జీ బారిన పడుతున్నాయి.దీనిపై మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల అధికారులు కానీ పశు వైధ్యులు కానీ దృష్టి సారించక పోవడంతో స్థానికులు తీవ్ర భయందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎలర్జీ బారిన పడిన వీధి కుక్కలను గుర్తించి వాటికి సరైన వైద్యం అందించాలని పలువురు కోరుతున్నారు. వ్యాధుల సోకని వాటికి ముందస్తు టీకాలు ఇచ్చి కట్టడి చేయాలని, ఎలర్జీ బారి పడిన కుక్కలకు నివారణ చర్యలు తీసుకోవాలని పలువురు వేడుకుంటున్నారు.

# రుణమాఫీ కోసం రైతు దీక్షకు సిపిఐ సంఘీభావం



**తొలి అక్షరం/కురవి, డిసెంబర్ 17:** గత మూడు రోజులుగా తట్టుపల్లి గ్రామానికి చెందిన రైతు బేతమల్లు సహదేవు తను తీసుకున్న బ్యాంకు అప్పు 80000 మాఫీ కాకపోవడంతో దీక్ష నిర్వహిస్తున్న రైతుకు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి సంఘీభావం తెలియజేస్తూ ఈ సందర్భంగా మాట్లాడుతూ రుణమాఫీ కానీ రైతుల యొక్క సాంకేతిక సమస్యలను పరిష్కరించడానికి, ఏ కారణం చేత రుణమాఫీ కాలేదు స్పష్టంగా తెలియచెప్పే యంత్రాంగం లేకపోవడం తో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని గత ప్రభుత్వం లాగానే కొంతమంది రైతులకు రుణమాఫీ చేయకుండా ఎగనామ పెట్టాలని దురుద్దేశం స్పష్టంగా కనబడుతుందని విమర్శించారు బే షరతుగా ప్రతి రైతు 2 లక్షల రుణాన్ని మాఫీ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న బుర్ర సమ్మయ్య తురక రమేష్ పాల్గొన్నారు.

# కన్నె స్వామి సన్నిధానం నుండి కొండగట్టుకు పాదయాత్ర



**తొలి అక్షరం/గంగాధర, డిసెంబర్ 17:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ నుండి కన్య స్వామి సన్నిధానం నుంచి స్వామి ఆనందగిరి సుందర ధర్మ శాస్త్ర అయ్యప్ప దేవాలయం నుంచి కొండగట్టు పాదయాత్రకు వెళ్తున్నారు. అయ్యప్ప స్వాములు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన సిడిపిఓ



**తొలి అక్షరం/మొగుళ్లపల్లి, డిసెంబర్17:** మండలంలోని పాత ఇసిపేట, అంకుషాపూర్ అంగన్వాడి కేంద్రాలను. సిడిపిఓ మల్లీశ్వరి, ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. అంగన్వాడీ కేంద్రాలలో రిజిస్టర్స్, ఫుడ్ స్టాక్, ప్రీస్కూల్ యాక్టివిటీస్ తోపాటు పోషణ వాటిక పరిశీలించిన సీడీపీఓ పిల్లలతో కలిసి భోజనం చేసి అంగన్వాడీ టీచర్స్ పిల్లలతో మమేకమై శ్రద్ధ తీసుకుంటున్న టీచర్స్ ఆయాల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తూ తగు సూచనలు చేశారు. సీడీపీఓ మాట్లాడుతూ. గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం పరిశుభ్రత, ఆకుకూరలు ఎక్కువగా తీసుకునేవిదంగా ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని అంగన్వాడీ టీచర్స్ కు ఆయాలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్, ఆయాలు, గర్భిణీస్త్రీలు, బాలింతలు, పిల్లలతల్లులు, పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న నగదు విలువైన పత్రాలను బాధితునికి అప్పగించిన పోలీసులు

**తొలి అక్షరం/పరకాల, డిసెంబర్ 17:** నర్సక్క పల్లి గ్రామా నికి చెందిన రాజు అనే వ్యక్తి రిలీఫ్ హాస్పిటల్ కి వెళ్లి తిరిగి నర్సక్కపల్లి గ్రామానికి ఆటోలో బయలుదేరి రాగా. పరకాలలో బ్యాగు మర్చిపోయి ఆటో దిగినాడు. ఆ తర్వాత ఆటో వెళ్లిపోగా అతడు తన బ్యాగ్ ఆటోలో ఉన్నట్టు గుర్తించి. పరకాల పోలీసు వారిని సంప్రదించగా పరకాల పోలీసు వారు సీసీ కెమెరాలను ఉపయోగించి ఆటోను ట్రేస్ చేసి ఆ ఆటోలో ఉన్న బ్యాగును అందులో ఉన్న 30000 రూపాయల నగదు, విలువైన పత్రాల ను బాధితునికి తిరిగి అప్పజెప్పడం జరిగింది. ఈ సందర్భంగా రాజు పరకాల పోలీసు వారికి కృతజ్ఞతలు తెలిపాడు.

